NDHRA JYOTI Vijayawada Regd. No HVJ 37

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నండూరి రామమోహనరావు

నంపుటి 18 నంచిక 166 | విజయవాడ, డిసెంబర్ 21 1977 బుధవారం | 6 పేజీలు 30 పైసలు

123521

శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజి
సూర్యాపేట-508 213 A P

ఈనెల చివరి వారంలో ప్రారంభించు B.A., B Com, I year పార్లమెంటరీ సెషన్‌కు అడ్మిషన్స్‌కు దరఖాస్తులు. ఇతర వివరాలు రూ. 3/-లు చెల్లించి పొందవచ్చును. 1977 డిసెంబరులో గాని, అంతకు ముందుగాని ఇంటర్ ప్యాసైన వారు అడ్మిషన్ పొందవచ్చును. రూల్సు ననుసరించి ఫీజు కన్సెషన్లు ఇవ్వబడును.

ప్రిన్సిపాల్



సమైక్యతా ప్రయత్నాలకై కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు సమావేశం వాయిదా

శ్రీ అంటూలే ఇంటివద్ద శ్రీమతి గాంధి మద్దతుదార్ల చర్చలు

న్యూఢిల్లీ, డిసెంబరు 20- నే డిక్కడ జరగవలసిన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశం రేపు జరుగుతుంది

శ్రీ వి. వి. నాయక్, శ్రీ మీర్ ఖాసిమ్ లతోపాటు కొంతమంది నాయకులు పార్టీలో సమైక్యతను కాపాడడానికి మరొకసారి యత్నించడానికి వీలుగా పార్లమెంటరీ బోర్డు సమావేశాన్ని వాయిదా వేసినట్టు తెలుస్తున్నది

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవరాజ్ అర్స్ నేడు పార్టీ సీనియర్ నాయకులతో వరుసగా సంప్రతింపులు జరిపారు

నేడు శ్రీ బ్రహ్మానందరెడ్డి కలుసుకున్నవారిలో శ్రీయుతులు వై. బి. చవాన్, స్వర్ణసింగ్, సిద్ధార్థశంకర్ రాయ్ సి. సుబ్రహ్మణ్యం డాక్టర్ కరణ్ సింగ్ ప్రభృతులు వున్నారు.

ఇందిరా గాంధి అనుయాయుల చర్చలు

ఇది ఇలా వుండగా శ్రీమతి ఇందిరా గాంధి అనుయాయులు శ్రీ ఎ. ఆర్. అంటూలే ఇంటివద్ద సమావేశమైనారు. 28 వ తేదిన జరగనున్న పోటీ ఎ ఐ సి సి సమావేశం ఏర్పాటుకు తగు ఏర్పాట్లు చేయడానికి శ్రీ అంటూలే గృహమే తమ ప్రధాన కార్యాలయమని తెలుగుదేశం కాంగ్రెసువాదులు ప్రకటించారు.

శ్రీ అంటూలే ఇంటివద్ద జరుగుతున్న శ్రీమతి గాంధి అనుయాయుల సమావేశం ఈ రాత్రి వరకు జరగవచ్చునని అనుకుంటున్నారు.

పార్లమెంటరీబోర్డు రేపు సాయంత్రం సమావేశమౌతుందని అధికారరీత్యా ప్రకటించారు.

బోర్డు సమావేశాన్ని ఆకస్మికంగా వాయిదా వేయడానికి ఎట్టి కారణం చెప్పలేదు

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటున్నందుకు కర్ణాటక మంత్రి శ్రీ అజీజ్ సేఠ్‌ను మంత్రివర్గం నుంచి తొలగించవల

[మిగతా 3 వ పేజీలో]

లోకంతీరు

"రాజీనామా చేసిన వాళ్ళు కారణాలు చెబుతున్నారు చూశారా?"

"అ....కాటిచెట్టు ఎందుకు ఎక్కుతున్నారురా అంటే దూడ మేతకు అన్నట్టు వుంది!"

టర్క్‌మన్ గేట్ ప్రాంత ప్రజల కన్నీటి గాథలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— ఢిల్లీలోని టర్క్‌మన్ గేట్ ప్రాంతంలో అత్యయిక పరిస్థితి కాలంలో ఇళ్ళు ధ్వంసం చేయడం వల్ల బాధలకు గురైన వారి సాక్ష్యాలను న్యాయమూర్తి షా నేడు విన్నారు. తాము పడిన బాధలను వారు వర్ణించి చెబుతూ, వాస్తవానికి ఇప్పటికీ వారిలో ఎక్కువ మంది పాత వృత్తులను కొనసాగించుకోలేకపోతున్నారని తెలియజేశారు.

ఆ విషయంలో తమ వివేదికలో విపారసులు చేయడంద్వారా న్యాయం కలుగజేయడానికి కమిషన్ ప్రయత్నిస్తుందని ఆయన హామీ ఇచ్చారు

కొయ్యమేకల ఫ్యాక్టరీ యజమాని అంతకముందు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం కూడా తమపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని నిర్యాదుచేశారు.

డ్రైవర్ జాగ్రత్తవల్ల ప్రమాదం నివారణ

ఆగ్రా, డిసెంబర్ 20—తాజ్ ఎక్స్‌ప్రెస్ డ్రయివర్ అప్రమత్తతవల్ల తీవ్రమైన ప్రమాదం నివారించడం జరిగింది. నిన్న ఉదయం ఇట్టా సమీపంలో [illegible] ఎక్స్‌ప్రెస్ [illegible] తగిలి హఠాత్తుగా [illegible] తగిలిపోయింది.

ఆ దుర్ఘటన జరిగినప్పుడు తగినంత వేగంతో ఆ రైలు నడుస్తున్నదని ప్రత్యక్షసాక్షి ఒకరు చెప్పారు. ఇంజను ఒక వ్యక్కకు ఒరిగింది. కాని, డ్రయివర్ ఇంజన్ మన్ కంట్రోలులో వుంచుకోగలిగారు. ఆ రైలులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులలో ఎవరూ గాయపడలేదని తెలుస్తున్నది.

కట్నాలనిషేధచట్టంవల్ల పోలీసులకు లాభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20— కట్నాల నిషేధ చట్టం వచ్చినందువలన ఉత్తరాంధ్రప్రదేశ్‌లో కట్నాలు తీసుకోవడం ఇంకా ఎక్కువ అయింది. ప్రస్తుతం కట్నంతో పాటుగా పోలీసులకు కూడా కొంత తప్పని పరిగా ముట్టచెప్పవలసి వస్తున్నది

ఆంధ్రప్రదేశ్ జైళ్ళ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ టి ఎస్ రావు ఈ విషయాన్ని నిన్న ఇక్కడ చెప్పారు

అదే విధంగా గుజరాత్‌లో బాల్య వివాహాల నిషేధంవల్ల పోలీసు బాగు పడుతున్నారని ఆయన చెప్పారు. నిజ్జ పెళ్ళి కిమాంపే పెళ్ళి నిర్ణయాలు జరుగుతున్నాయని కూడా ఆయన అన్నారు

బీహార్, యు. పి. ముఖ్యమంత్రుల విజయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— ఉత్తర ప్రదేశ్, బీహార్ అసెంబ్లీలకు జరిగిన ఉప ఎన్నికలలో రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు శ్రీ రామ్ నరేష్ యాదవ్, శ్రీ కర్పూరీ ఠాకూర్‌లు పెద్ద మెజారిటీతో గెలుపొందారు.

విధానిసభలన్ నియోజకవర్గం నుంచి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌నరేష్ యాదవ్ తన సమీప ప్రత్యర్థి శ్రీ స్వామి ప్రసాద్ సింగ్ (కాంగ్రెస్)ను 32 563 ఓట్ల తేడాతో ఓడించారు.

ఈ నియోజకవర్గంలో పోటీ చేసిన మరి తొమ్మిదిమంది ఇండిపెండెంట్లు డిపాజిట్లు కోల్పోయారు.

ఈ ఉప ఎన్నికలలో శ్రీ రామ్ నరేష్ యాదవ్‌కు 61,502 ఓట్లు రాగా, ఆయన సమీప ప్రత్యర్థి శ్రీ స్వామి ప్రసాద్ సింగ్ (కాంగ్రెస్) కు 18,939 ఓట్లు వచ్చాయి.

దీనితో 426 మంది సభ్యులుగల ఉత్తర ప్రదేశ్ అసెంబ్లీలో జనతా పార్టీ బలం 352కు పెరిగింది

శ్రీ కర్పూరీ ఠాకూర్ ఘన విజయం

మధుబని (బీహార్), డిసెంబర్ 20— బీహార్ ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ పూల్పరాస్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి పెద్ద మెజారిటీతో ఎన్నికైనారు. కాంగ్రెసు అభ్యర్థితో సహా ఆయనతో పోటీ చేసిన అభ్యర్థులందరూ డిపాజిట్లు కోల్పోయారు.

శ్రీ కర్పూరీఠాకూర్ తన సమీప ప్రత్యర్థిపై 65416 ఓట్ల మెజారిటీతో గెలిచారు. శ్రీ ఠాకూర్‌కు 77979 ఓట్లు రాగా, ఆయన ప్రత్యర్థి శ్రీ జైపాల్ సింగ్ యాదవ్ (కాంగ్రెసు)కు 12563 ఓట్లు వచ్చాయి.

రాజధానిలో రాజకీయ సంచలనం తగ్గుముఖం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20 — రాజధానిలో అసూహ్యంగా రాజకీయ సంచలన వరతగ్గు స్థాయిలో వున్నది. ఎవరిని పిలకరించినా పేర జరగుతుంటో మూడ దం. కొందరెందుకు అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. శాసనసభ సమావేశంలోగా ముఖ్యమంత్రి సాధ్యమైనంత మంది శాసన సభ్యుల్ని విడివిడిగా కలసి మాట్లాడతారనుకుంటున్నారు

డాక్టర్ చెన్నారెడ్డి రేపు ఢిల్లీ నుంచి వస్తే మరికొంత సంచలనం కలగవచ్చు. ఇప్పుడున్న స్థితిని బట్టి అందరు ఢిల్లీవైపు పెదురుచూస్తున్నారు. శ్రీ వెంగళరావు మాత్రం ఐక్యతపై నొక్కి పెట్టి వుంటారు

తుపాను బాధితులవిషయంలో ప్రభుత్వ వైఫల్యం నెపంగా తన పదవికి రాజీనామా చేయమని శ్రీమతి జయప్రదపై ఒత్తిడి వస్తున్నది. ఆమె ఇంతవరకు ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

ముఖాల కతితంగా ఐక్యతగా వుండాలని మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు భావిస్తున్నట్టు తెలిసింది. మంత్రులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యలను జనతాలో చేర్చే ప్రయత్నం ఒక వైపున సాగుతున్నది. మాజీ మంత్రులు శ్రీ చొక్కారావు శ్రీ రంగారెడ్డి ఈ నెల 22వ తేదిన జరిగే కాంగ్రెసుపార్టీ శాసనసభ్యుల సమావేశంలో తీవ్ర ధోరణి అవలంబించి, ఆ తరువాత జనతాలో చేరవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది

ఎమైనా ఈ వారం ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో కూడా దాదా క్లిష్టమైన మార్పులతో కూడిన దశగా భావిస్తున్నారు.

రాష్ట్ర మంత్రివర్గాన్ని తుపాను బాధితుల సహాయంతో వైవిధ్యం నెపంగా బర్తరఫ్ చేయమని కేంద్రంపై వత్తిడిగా ఎక్కువైంది. దీనికి కేంద్రం మెత్తబడిన పూనవలసివున్న శాసనసభలు మాగిలేలాగా ఎలాంటి నిర్ణయం గైకొనకపోవచ్చునంటున్నారు.

మీసా రద్దుకు నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబరు 20— జనతాపార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు పరచడం కోసం అంతరంగిక భద్రతా చటాన్ని రద్దు చేయాలని కేంద్ర మంత్రి వర్గం నిర్ణయించినట్టు తెలుస్తున్నది

మీసా స్థానంలో, కొన్ని రక్షణలతో ఏ వ్యక్తినైనా ముందు జాగ్రత్త చర్యగా అరెస్టు చేసే అవకాశాన్ని ప్రభుత్వం వుంచుకోవాలని నిర్ణయించినట్టు కూడా తెలుస్తున్నది.

ఈ మేరకు హోం మంత్రి శ్రీ చరణ్ సింగ్ ప్రస్తుత పార్లమెంటు సమావేశకాలంలోనే బిల్లు ప్రతిపాదించగలరని తెలుస్తున్నది.

విమద్‌లాల్ కమిషన్ విచారణ

రికార్డుల దాఖలుకై రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణిగనుల సంస్థకు ఆదేశం

బొంబాయి డిసెంబర్ 20—ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, ఆయన మంత్రివర్గంలోని కొందరు సభ్యులపైగల ఆరోపణలకు సంబంధించిన కొన్ని రికార్డులను దాఖలు చేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని, సింగరేణి కాలరీస్ సంస్థను విమద్‌లాల్ కమిషన్ నిన్న ఆదేశించింది.

పంజయ్ గాంధి కొత్తగూడెం సందర్శనపై ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్మించిన కలర్ చిత్రాన్ని ఆయన గుంటూరు పర్యటనపై ఫిలిం డివిజన్ నిర్మించిన డాక్యుమెంటరీచిత్రాన్ని కమిషన్ తిలకించడానికై ప్రదర్శించవలసిందిగా జస్టిస్ విమద్‌లాల్ ఆదేశించారు.

పంజయ్ గాంధి రాక సందర్భంగా కొత్తగూడెంలో హెలిపాడ్‌ను సింగరేణి సంస్థ నిర్మించడం, ఆ సందర్భంలో 20 వేలమందికి సంతర్పణ చేయడం, అధికారయంత్రాంగాన్ని వినియోగించి గుంటూరులో సంజయ్ గాంధికి రాచమర్యాదలతో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వైభవోపేతంగా స్వాగతమివ్వడం, 60 వేల రూపాయల ఖర్చుతో "చిరస్మరణీయ పుడియలు" కలర్ ఫిలిం నిర్మాణానికి సంబంధించిన ఆరోపణలపై కమిషన్ నిన్న విచారణ జరిపింది.

టర్క్‌మన్‌గేట్ వద్ద జరిగిన హత్యాకాండ, లూటీలు, మానభంగాలు, విధ్వంసం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20-1976 ఏప్రిల్ 19వ తేదీన టర్క్‌మెన్ గేట్ ప్రాంతంలో కనిపించిన ఎడగవిరీతిలో జరిగిన హత్యకాండ, లూటీలు, మానభంగాలు, గృహాల విధ్వంసం గురించి షా కమిషన్ విచారణలో పలువురు సాక్ష్యం చెప్పుతూ తాము అనుభవించిన నరకయాతనలను వర్ణించారు.

తాము నిన్నటి సత్యంగా చెప్పించినప్పటికీ, ముందుగా ఎట్టి నోటీసు లేకుండా ఢిల్లీ నగర అభివృద్ధి సంస్థ తమ ఇళ్ళను, షాపులను ఎలా ధ్వంసంచేసింది. ముందుగా సెంట్రల్ రిజర్వ్ పోలీసు పెద్ద సంఖ్యలో వచ్చినదీ కనిపించిన ప్రతి దానిని ఎలా నిర్మూలించింది, స్త్రీలు, పిల్లలను సైతం ఎలా కొట్టింది సాక్షులు వివరించారు.

ఇదంతా ముందుగా వేసుకొన్న పథకం ప్రకారం జరిగిందని, పెద్ద సంఖ్యలో నిర్వాసితులు రాగలరని జైలు వార్డెన్‌లకు ముందుగానే చెప్పి జైళ్ళను ఎలా ఖాళీ చేయించారని సాక్షులు పేర్కొన్నారు తమ విన్నపాలను ఢిల్లీ నగరాభివృద్ధి సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీ జగ్‌మోహన్ నిరాకరించారని, నిరసన తెలిపిన వారిని న్యాయవిచారణ పరం, జైలుకు పంపడం జరగగలదని బెదిరించారని సాక్షులు తెలిపారు.

సెంట్రల్ రిజర్వు పోలీసులు పిల్లలను కొట్టడం, యువతులపై అత్యాచారాలు, నగలు గుంజుకోవడం గురించి సాక్షులు చెప్పారు "కట్టుబట్టలతో తాము ఇళ్లు ఎలా వదలిపోయాంది విలపిస్తూ సాక్షులు తెలిపారు.

టర్క్‌మన్ గేట్ వద్ద కాల్పులు జరిగిన వెంటనే సమాచార విలేకరులు ఆ ప్రాంతాన్ని సందర్శించి ఇచ్చిన వార్తను ప్రభుత్వ వ్యాయవాది శ్రీ పి. ఎన్ లేఖి కమిషన్ దృష్టికి తెచ్చారు. దేశంలోవున్న ఏకైక వార్తాసంస్థ అవత్య వార్తలను జారీచేసిందని చెబుతూ, ఆ విలేకరుల బృందాన్ని కమిషన్ ఎదుట హాజరు కావలసిందిగా కోరాలని ఆయన సూచించారు.

అది సమాచార్ చే అధికార దుర్వినియోగం. ప్రభుత్వంచే ప్రచార సాధనాల దుర్వినియోగం కేసు అవుతుందని, అవసరమైతే ఆ విలేకరులకు కమిషన్ సమన్ చేయగలదని జస్టిస్ షా అన్నారు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో అప్పటి సభ్యుడైన శ్రీ జోషి సాక్ష్యం చెబుతూ, టర్క్‌మన్ గేట్ ప్రాంతం నడుమన వున్న ఒక మసీదును వగరాభివృద్ధిపథకం ధ్వంసం చేసిందని అన్నారు

షేక్ అబ్దుల్లా ఆ ప్రాంతాన్ని సందర్శించడానికి రెండు రోజులు ముందుగా పోలీసులు తదిపదులు అ మసీదును తిరిగి నిర్మించుకొనడం తాను చూశానని శ్రీ జోషి అన్నారు.

ఆ ప్రాంతంలోని ఒక ఫ్యాక్టరీలో వున్న 60 మంది కార్మికులు పోలీసు దాడి జరుగుతున్నదని భావించి తలుపులు మూసుకొన్నారని. పోలీసులు తలుపులు పగలకొట్టి వారిని జైలుకు పంపించారని ఆయన అన్నారు.

ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో టర్క్‌మన్ గేట్ ఉదంతంపై తాను పర్యటించ దేశానని, అయితే ఆ వార్తలు పెప్పర్ అయినాయని ఆయన అన్నారు.

పోలీసు ఆఫీసర్లు, మెజిస్ట్రేట్లు సైతం

(మిగతా 3వ పేజీలో)

రాజ్యాంగ సవరణలపై కాంగ్రెస్‌తో చర్చలకు శ్రీ శాంతిభూషణ్ సమర్థన

న్యూఢిల్లి డిసెంబర్ 20—రాజ్యాంగం 42వ సవరణలలోని గర్హనీయమైన క్లాజులను తొలగించే విషయంలో ఏకీభావ సాధనకై ప్రతిపక్షమైన కాంగ్రెసుపార్టీతో జనతా ప్రభుత్వం జరుపుతున్న చర్చలను న్యాయ శాఖ మంత్రి శ్రీ శాంతిభూషణ్ నేడు లోక్‌సభలో సమర్థించారు

కాంగ్రెసుపార్టీ "బ్లాక్ మెయిల్‌కు" ప్రభుత్వం తలొగ్గుతున్నదన్న ఆరోపణను ఆయన విరాకరించారు.

రాజ్యాంగం 44 వ సవరణబిల్లు తృతీయ పఠనం చర్చకు సమాధానమిస్తూ ప్రతిపక్షమైన కాంగ్రెసుతో చర్చలు జరిపడం దేశంలో ప్రజాస్వామిక సంప్రదాయాలను నెలకొల్పడం కోసమేనని, రాజ్యసభలో కాంగ్రెసు మెజారిటీ ఉన్నందువల్ల కాదని శ్రీ శాంతిభూషణ్ వివరించారు.

రాజ్యాంగం 42 వ సవరణను అమూలాగ్రంగా తొలగించాలన్న జనతా సభ్యుల సూచనను వ్యతిరేకిస్తూ పార్లమెంటు రామన్న సమావేశంలో కాంగ్రెస్ జతపరిచే క్లాజులతో ఒకటి, కాంగ్రెస్ వ్యతిరేకించే క్లాజులతో మరొకటి రెండు సవరణ బిల్లులను ప్రవేశపెట్టదలచినట్టు ఆయన వ్యక్తంచేశారు.

పార్టీలో ఐక్యత ద్వారానే కర్తవ్యనిర్వహణ: సోషలిస్టుఫోరం విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20—కాంగ్రెస్ సమైక్యతను పరిరక్షించుకొనడం ద్వారా మాత్రమే ప్రస్తుత క్లిష్ట సమయంలో తన వంతు పాత్రను నిర్వహించగలదని సోషలిస్ట్ ఫోరం కేంద్ర కమిటి పేర్కొంది.

ఈ చివరి క్షణంలైనా వర్కింగ్ కమిటికి చేసిన రాజీనామాను ఉపసంహరించు కోవలసిందిగా కమిటి శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేసింది.

పార్టీలో ఇటీవల పరిమాణాలపై ఫోరం ఒక తీర్మానం ఆమోదిస్తూ, పార్టీ సమైక్యతకోసం, చీలికకోసం జరిగే ప్రయత్నాలను ఓడించడం కోసం కృషిచేయవలసిందిగా పార్టి కార్యకర్తలకు విజ్ఞప్తి చేసింది "వ్యక్తుల పాత్రమేం త్రోసిపుచ్చలేము అయితే అది సమష్టి నాయకత్వాన్ని మించి, పార్టిలో ప్రజాస్వామ్యాన్ని నిచ్చిన్నం చేసేట్టుగా వుండరాదు" అని పేర్కొన్నారు

సమావేశానికి శ్రీ ఆర్ కె పిన్టో అధ్యక్షత వహించారు. సర్వశ్రీ హెచ్ డి మాలవీయ, డాక్టరు హెన్రీ ఆస్టిన్, వేదప్రకాశరావు, ఎన్.ఆర్ చౌదరి, ఎన్.పి వెంట,

(మిగతా 3 వ పేజీలో)

సంక్షేమ కార్యక్రమాల అమలులో వైఫల్యం దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం రద్దుకై గవర్నరుకు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

గుంటూరు, డిసెంబరు 20 — రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలకై తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో అమలు చేస్తున్న సహాయ కార్యక్రమాలను వినియోగించుకొంటుందని, దెబ్బతిన్న పైర్ల పంటరక్షణకు వెంటనే విమానం నుంచి పురుగు మందు చల్లడం తదితర రైతు సంక్షేమ కార్యక్రమాల అమలుకు విఫలమైన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని జనతా పార్టి ప్రతినిధివర్గం రాష్ట్ర గవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీని కోరారు.

వేట ఉదయం తెలవారినంచి రాష్ట్ర గవర్నరు గుంటూరు ప్రభుత్వ అతిథి గృహానికి వచ్చి అధికార, అనధికారుల సమావేశంలో పాల్గొనప్పుడు జనతా పార్టి ప్రతినిధివర్గం పై విధంగా చేసింది.

రైతుల ఋణాలను రద్దు చేయాలని వర్షిడీ మంజూరుతోపాటు దీర్ఘకాలిక ఋణాలను కూడా ఇవ్వాలని, చేనేత తదితర వృత్తి పనివారలకు తగు సహాయం చేయాలని వారు కోరారు.

ఈ ప్రతినిధివర్గంలో జిల్లా జనతా పార్టి అధ్యక్షుడు శ్రీ కాగర్లమూడి చంద్రమౌళి, రాష్ట్ర జనతాపార్టి కార్యవర్గ సభ్యుడు శ్రీ ఐ. గోవిందరావు, శాసనసభ్యులు శ్రీ ఎన్. వెంకటరత్నం, శ్రీ జి. విరత్తయ్య డాక్టర్ కె. సదాశివరావు ప్రభృతులు వున్నారు.

మార్క్సిస్టు పార్టి తరపున శ్రీ కొంటా పట్టాభిరామయ్య, శ్రీ కె వెంకటేశ్వర్లు ప్రభృతులు గవర్నరుతో మాట్లాడుతూ రైతులకు వర్షిడీ ఋణాలు ఇవ్వాలని కోరుతూ, అద్దె ఇళ్ళవారికి కూడా ఇంటి పామగ్రిని వంచిణి చేయాలని కోరారు.

ప్రకాశం జిల్లా అఖిలపక్ష సంఘం తరపున శ్రీ వెంకటేశ్వర్లు శ్రీ బెంకిమన్ ప్రభృతులు ప్రకాశంజిల్లాలోని చీరాల

(మిగతా 3 వ పేజీలో)

రోదసిలో గ్రెచ్కో నడక

లండన్, డిసెంబరు 20—ప్రస్తుతం మాస్కోలో పరిభ్రమిస్తున్న సాల్యూట్-6 కాదాకి కేంద్రానికి అత్యంతదగ్గర మైన మరో వ్యోమగాడు కొనసాగించడానికి రోదసియాత్రికుడు శ్రీ గెర్చ్కో నేడు రోదసిలో నడచి వెళ్లినట్టు మాస్కో రేడియో తెలియజేసింది.

ముఖ్యమంత్రి సహాయనిధి

జల ప్రళయం లాంటి ఉప్పెన వచ్చి కనపడిన దాని నల్లా ధ్వంసం చేసింది.

—విరివిగా విరాళాలు యివ్వండి.

శ్రీమతి గాంధికి షా కమిషన్ సమన్లు

న్యూఢిల్లి, డిసెంబర్ 20 — జనవరి 9, 10 11 తేదీలలో షా కమిషన్ ముందు హాజరు కావలసిందిగా శ్రీమతి ఇందిరా గాంధికి సమన్లు వెళ్ళాయి సమన్లు నేడే జారీ చేసినట్టు కమిషన వర్గాలు తెలిపాయి

ఈ వారాంతంలో షా కమిషన్ ప్రస్తుత సమావేశాలు ముగిసిన అనంతరం కమిషన్ జనవరి తొమ్మిదవ తేదిన తన విచారణను తిరిగి ప్రారంభిస్తుంది.

ADVERTISEMENT RATES EFFECTIVE FROM 1—1—1978

ANDHRA JYOTI DAILY

Casual Rs. 9 per col. cm.
Contract : Rs. 8 per col. cm.
(250 col. cm. and above for one year)
Minimum size acceptable : 3 cm. X single col.

EAR PANELS (5×7.5 cm.)
Casual Rs. 90 per panel
Contract Rs. 75 per panel
(for 26 panels in a year)

Other Special Positions
Front Page
Minimum 5 cm. X 2 col.
Maximum 25 cm. X 8 col.
Front Page Solus
Minimum 20 cm. X 2 col.
Maximum 25 cm. X 8 col.
Special positions on other pages : 25% extra
Chairman's Speeches.
and Company Notices : Rs. 10 per col cm
Colour Advertisements
Black plus one colour 33⅓% extra
Front Page 50% extra
Classified Advertisements
Rs. 3 per line (Minimum Rs. 12)
* Box No. Charges Rs. 2 per insertion for all classifieds.

Mechanical Data :
Depth of column 52 Cm
Width of column 4.87 cm
Columns to Pages eight
Blocks 65 screen
Matrices & Stereos also accepted.

All rates specified above are inclusive of surcharge

For further particulars, please contact
Advertisement Manager
ANDHRA JYOTI,
"Andhra Jyoti Buildings"
P. B. No. 712
Bandar Road, VIJAYAWADA-520 010
Phone : 74343

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

ఢిల్లీ, ఢాకా సంబంధాలు

ఇండియా, బంగ్లాదేశ్ సంబంధాలు ఇటీవల కొద్ది నెలలుగా క్రమంగా మెరుగుపడుతూ వస్తున్నాయి. ప్రెసిడెంట్ జియావుర్ రహమాన్ మొన్న భారత సందర్శనకు రావడం ఇందుకు ఒక నిదర్శనం.

బంగ్లాదేశ్ ఒక స్వతంత్ర దేశంగా అవతరించడంలో ఇండియా కీలక పాత్రనే నిర్వహించింది. బంగ్లాదేశ్ అవతరణ తర్వాత, ఆ దేశం ఆర్థిక, సాంఘిక జీవనం పూర్తిగా కకావికలై వున్న రోజులలో దాని పునరుద్ధరణకు, పునర్వికాసానికి ఇండియా చాలా తోహదం చేసింది. తాను స్వయంగా ఆర్థికమైన ఇబ్బందులలో వున్నప్పటికి తొలి సంవత్సరాలలో బంగ్లాదేశ్‌కు ఇండియా చాలా పెద్దఎత్తున ఆర్థిక సహాయం చేసింది.

అయితే, దురదృష్టవశాత్తు ఇండియా, బంగ్లాదేశ్ సంబంధాలు సన్నిహితం కావడానికి బదులు క్రమంగా క్షీణించసాగాయి. సాధారణంగా సహాయం అందజేసే దేశానికి, సహాయం స్వీకరించే దేశానికి మధ్య అపోహలు, భయానుమానాలు తప్పవేమో. ఇండియా తన ఆర్థిక సహాయం ద్వారా బంగ్లాదేశ్‌ను తన చెప్పుచేతలలో వుంచుకొనడానికి ప్రయత్నిస్తున్నదన్న దుష్ప్రచారం జరిగింది. అప్పటి బంగ్లాదేశ్ అధినేత ముజిబుర్ రహమాన్ ఇండియాకు మిత్రుడైనప్పటికి ఆయన కాలంలోనే ఉభయదేశాల సంబంధాలు క్షీణించడం ప్రారంభించాయి.

ఇక, ముజిబుర్ రహమాన్ హత్యానంతరం ఇండియా, బంగ్లాదేశ్‌ల మధ్య మరింతగా ఉద్రిక్తత పెరిగింది. ఈ ఉద్రిక్తతను అటు పాకిస్తాన్, ఇటు చైనా పెంచడానికి ప్రయత్నించాయి

ఉభయ దేశాల మధ్య ఉద్రిక్తతకు చిల్లర మల్లర కారణాలెన్నో వున్నప్పటికి, ముఖ్య కారణం ఒకటే అది ఫరక్కా బరాజ్ గురించిన వివాదం. ఈ బరాజ్ నిర్మాణం ద్వారా ఇండియా బంగ్లాదేశ్‌కు గంగానదీ జలాలు రాకుండా అడ్డగించి ఆ దేశాన్ని మరుభూమిగా మార్చడానికి యత్నిస్తున్నదన్న ఆరోపణ జరిగింది. ఈ సమస్యను బంగ్లాదేశ్ ఐక్యరాజ్యసమితి ముందుకు కూడా తీసుకుపోయింది.

అయితే, భారతప్రభుత్వం తొలి నుంచి బంగ్లాదేశ్‌తో ఎంతో సంయమనంతోనే వ్యవహరిస్తూ వచ్చింది. ఫరక్కా సమస్యకుగాని, మరొక సమస్యకు గాని ద్వైపాక్షిక చర్చల ద్వారా తప్ప మరొక విధంగా పరిష్కారం లేదని అది స్పష్టంచేస్తూ వచ్చింది. చివరికి, బంగ్లాదేశ్ పాలకులు కూడా ఈ విషయాన్ని గుర్తించకతప్పలేదు. కనుకనే, గంగానదీ జలాల పంపిణీ వివాదంపై ఇండియాతో వారు ఒక ఒప్పందానికి వచ్చారు. ఉభయ దేశాలలోను ఈ ఒప్పందంపై కొంత అసంతృప్తి వున్నప్పటికి, మొత్తంపై చాలా కాలంగా సంబంధాలను కలుషితం చేస్తున్న ఈ సమస్య ప్రస్తుతానికి పరిష్కారమైనట్టే భావించాలి. దీనితో సంబంధాలు మెరుగుపడడానికి అవకాశాలు ఏర్పడ్డాయి.

నిజానికి ఇండియా, బంగ్లాదేశ్‌లు భౌగోళికంగా ఇరుగుపొరుగు దేశాలు మాత్రమే కావు. ఇటీ: లిపరసు వాటిది ఒకే చరిత్ర, ఇప్పటికి కూడా వాటి మధ్య భాష, కళలు, సంస్కృతి, సంప్రదాయాలు, మతం మొదలైన వాటి దృష్ట్యా ఎంతో సన్నిహితత్వం వున్నది. దీనికితోడు రాజకీయంగా కూడా సన్నిహితత్వం ఏర్పడితే, రెండు దేశాల మధ్య ఆర్థికంగా, తదితర విధాలుగా సహకారానికి ఎంతైనా తోహదం కలుగుతుంది. బంగ్లాదేశ్ ప్రెసిడెంట్ జియావుర్ రహమాన్ ప్రత్యేకించి ఇండియాను సందర్శించడానికి ఇప్పుడు రావడం, ఆ సందర్భంలో ఉభయ దేశాల నాయకులు చేసిన ప్రసంగాలు ఇటి ఆశాభావాన్ని పెంపొందిస్తున్నాయి.

అమృతసూక్తులు

"అందరిలో మర్యాదగా వుండాలి. కాని, సన్నిహితంగా కొందరితోనే వుండాలి. ఆ కొందరిని నమ్మేముందు వారిని బాగా పరీక్షించాలి.

—జార్జి వాషింగ్టన్

ఆదివారంనాడు బెగిన్ - సాదత్ సమావేశం

న్యూయార్క్, డిసెంబర్ 20— ప్రెసిడెంట్ అన్వర్ సాదాత్‌ను తాను వచ్చే ఆదివారంనాడు ఈజిప్టులో కలుసుకొనవున్నట్టు ఇజ్రాయెల్ ప్రధాని మెనాషిమ్ బెగిన్ విన్న ఇక్కడ ప్రకటించారు.

ఇది ఇలా వుండగా ప్రధాని బెగిన్ ప్రత్యేక విమానంలో కయిరో వస్తారని, ఇక్కడినుంచి హెలికాప్టర్‌లో ఇస్మాలియా మెనారాని కయిరో నుంచి మధ్యప్రాచ్య వార్తా సంస్థ ప్రకటించింది

ఆయన ఆదివారంనాడు శ్రీ సాదాత్‌తో కలిసి లంచ్ తీసుకొన్న తరువాత చర్చలు ప్రారంభిస్తారు. ఆ తర్వాత సాదాత్, బెగిన్‌లు పత్రికా గోష్ఠిని నిర్వహిస్తారని కూడా ఆ వార్తా సంస్థ తెలియజేసింది.

"నేషనల్ హెరాల్డ్" సమస్యపై లోక్‌సభలో వాయిదా తీర్మానం

న్యూఢిల్లీ, డిసెంబరు 20—"నేషనల్ హెరాల్డ్" పత్రిక ఢిల్లీ పంచిక ప్రచురణను నిలిపివేసిన యజమానుల చర్యపట్ల లోక్‌సభలో ఎలుగుపు పక్షాలు తీవ్రమైన ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఆ పత్రికలో పనిచేసే సిబ్బంది ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు.

ప్రశ్నోత్తరాల సమయం ముగిసిన వెంటనే మార్క్సిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబసు "నేషనల్ హెరాల్డ్" పత్రిక సమస్యమీద లోక్‌సభలో వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ పత్రిక ఢిల్లీ ప్రచురణ నిలుపుదల చాలా తీవ్రమైన విషయమని ఆయన చెప్పారు

వాయిదా తీర్మానాన్ని లోక్‌సభ అధ్యక్షులు శ్రీ కె.ఎస్. హెగ్డే తోసిపుచ్చారు ఈ విషయమై ఒక ప్రకటన చేయాలని ప్రభుత్వాన్ని అడిగినందువలన సిండికా శ్రీ బసు అధ్యక్షుని కోరారు. ప్రభుత్వానికి ఆదేశ మిచ్చినవలసిన అగత్యం లేదని. ఈ విషయమై ప్రభుత్వం చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకుంటుందని ఆశిస్తున్నానని శ్రీ హెగ్డే చెప్పారు.

ఉప్పెన దెబ్బతిన్న ప్రాంతాలలో

హైకోర్టు చీఫ్ జస్టిస్ పర్యటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, డిసెంబరు 19— ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఎస్ ఓబుల్ రెడ్డి నిన్న కృష్ణా జిల్లాలో ఉప్పెన, తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించారు. దివి తాలూకాలో ఉప్పెనకు జరిగిన బీభత్సాన్ని ఆయన చూశారు. నిన్న సాయంత్రం ఆయన విజయవాడ తిరిగివచ్చారు

ఇండియాకు 'ఒపెక్' నుంచి 14 కోట్ల బుణం

న్యూఢిల్లీ, డిసెంబరు 20— పెట్రోలు ఎగుమతి చేసే దేశాల సంస్థయైన ఒపెక్ ప్రత్యేక నిధి నుంచి ఇండియాకు దాదాపు 14 కోట్ల రూపాయల మేరకు ఇండియాకు బుణంగా లభిస్తుంది.

ఈ మేరకు కుదిరిన వారంలో విదేశాలలో ఇండియా, ఒపెన్‌లు పరస్పర అవగాహనకు వచ్చాయి. ఇండియా తరఫున ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జగ్జీవన్ సంతకం చేశారు.

ఈ బుణానికి వడ్డీ వుండదు దీన్ని బొంబాయి అపతోర్ అభివృద్ధి ప్రాజెక్టుకు వినియోగిస్తారు.

పాకమిషన్‌ముందు సాక్షుల వివరణ

దేవాలయం ధ్వంసానికి ముందు ఎలాంటి నోటీసు యివ్వలేదు

న్యూఢిల్లీ, డిసెంబరు 20— 1976 అక్టోబరులను ప్రముఖంగా ప్రదర్శించినట్టు ఢిల్లీలో తాము నిర్మించిన అనధికార దేవాలయాన్ని అదే సంవత్సరం డిసెంబరులో ఢిల్లీ అభివృద్ధి సంస్థ ధ్వంసం చేయడానికి ముందు తమకు నోటీసు ఇవ్వలేదని దక్షిణ ఢిల్లీ గ్రీన్‌పార్క్ ప్రాంతం అర్యసమాజ్‌కు చెందిన పలువురు కార్యనిర్వాహక సభ్యులు నిన్న షా కమిషన్ ముందు సాక్ష్యం చెబుతూ తెలియజేశారు.

ఆ దేవాలయం బూడిదకుప్పలని గత శనివారం నాడు ఢిల్లీ అభివృద్ధి సంస్థ అప్పటి ఉపాధ్యక్షుడు శ్రీ జగ్‌మోహన్ చేసిన వాదనలను వారు అడ్డుకోవడం ముందుగా నోటీసు జారీచేసినట్టు చెప్పడం. "అబద్ధాలకుప్ప" అని ఒక సాక్షి వర్ణించారు.

ఈ కేసుపై విచారణను కమిషన్ గత శనివారంనాడు ప్రారంభించింది నిన్న కొనసాగింది

ఆ సమాజ్ కార్యదర్శి శ్రీ బలరామ్ ఆర్య కమిషన్ ఎదుట సాక్ష్యం చెబుతూ, "అది ఆకాసంలో నుంచి పిడుగుపడినట్టుగా జరిగింది ప్రజల విరాళాలతో ఎంతో శ్రమపడి నిర్మించిన దానినలాటిని బుల్‌డోజర్లు వచ్చి ధ్వంసం చేశాయి" అని తెలియజేశారు

ఆ దేవాలయం నిర్మాణానికి ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్‌ను అనుమతి కోరారా అని అడిగిన ప్రశ్నకు దరఖాస్తు పెట్టడం జరిగిందని శ్రీ ఆర్య చెప్పారు.

అయితే, ఆ దేవాలయాన్ని ధ్వంసం చేసినప్పుడు, దానితోపాటు పత్రాలు కూడా ధ్వంసం అయిపోయాయని చెప్పి, ఆ పత్రాలను దాఖలు చేయడంలో తన అశక్తతను వెల్లడి చేశారు. కాని, 1975 ఆగస్టు 31వ తేదీన ఆ దేవాలయం వద్ద శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలకు పందిరి వేసి కొన్ని పోటోలను ఆయన సమర్పించారు. ఆ దేవాలయం ధ్వంసం చేయడానికి కొద్దిరోజుల ముందు ఆ ఉత్సవాలు జరిగాయి

వ్యాయమూర్తి శ్రీ జె. వి. షా అడిగిన ప్రశ్నలకు శ్రీ ఆర్య ఇతర పాత్రుల సమాధానం చెబుతూ, ఆ దేవాలయం ఇతర ఆర్య సమాజ్ దేవాలయాలకి భిన్నమైనది కాదని చెప్పారు. దేవాలయం కిటికీగుండా సంస్కృతంలో "ఓమ్" అన్న గుర్తు వుంది. ఈ దేవాలయం ఆర్యసమాజ్ సిద్ధాంతాలకు అనుగుణంగా నిర్మించారని ఆయన చెప్పారు. ఆ దేవాలయం ఆర్యసమాజ్ సిద్ధాంతాలకు అనుగుణంగా నిర్మించారని ఆయన చెప్పారు. ఆ దేవాలయం ఆర్యసమాజ్ సిద్ధాంతాలకు అనుగుణంగా నిర్మించారని ఆయన చెప్పారు.

మరొక కార్యనిర్వాహక సభ్యుడు శ్రీ ఎస్. పి. ధావన్ సాక్ష్యం చెబుతూ ఆ దేవాలయంలో ఉపయోగం సాయంత్రం ప్రార్థనలతో బాటు, హోమియోపతి దర్శనశాలకూడా వుందని, గ్రంథాలయం, యువకులకు వ్యాయామశాల వున్నాయని అది ఒక సంపూర్ణ సంస్థ అని చెప్పారు

అందరు సంబంధించిన అధికారులు మంజూరు చేసిన విద్యుత్, టెలిఫోన్ ఏర్పాట్లుకూడా ఆ దేవాలయానికి వున్నాయని ఆయన సాక్ష్యంచెప్పారు. 80 వేల రూపాయల వ్యయంతో ఆ దేవాలయం నిర్మాణం ప్రారంభమైందని, ఒక పరికి మూడు లక్షల రూపాయలు వ్యయం అయ్యిందని. అందులో కొంతభాగం ప్రజల నుంచి విరాళాలుగా సమకూరాయని శ్రీ ధావన్ చెప్పారు.

నిన్న హాజరు కావలసిన మరొక సాక్షి శ్రీ ఎస్. ఎం. దువా హాజరుకానందున కొత్తగా నోటీసు జారీచేయవలసిందిగా కమిషన్ ఆదేశించింది

శ్రీ ఎ. వి. ఎం. సీజర్ మృతి

విజయవాడ డిసెంబరు 20— మద్రాసు వాస్తవ్యులు యువ పారిశ్రామికవేత్త, దక్షిణ చిత్ర నిర్మాత శ్రీ ఎ.వి.ఎం సీజర్ గతరాత్రి ఢిల్లీలో అనారోగ్య కారణంగా మరణించారు. శ్రీ సీజర్‌కు భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు వున్నారు. శ్రీ సీజర్ వారంరోజుల క్రితం వ్యాపారం పనిపై ఢిల్లీ వెళ్ళి అస్వస్థులై వారు ఆయన "బాబు" అనే జారీ వర్ణ చిత్రాన్ని నిర్మించారు.

శ్రీ సీజర్ స్థానిక సిద్ధార్థ కాలేజి గవర్నింగ్ బాడీ సభ్యుడు. ఆయన మృతికి సంతాప సూచకంగా సిద్ధార్థ కాలేజీకి నేడు సెలవు రెండవ మిషలు హోమం పాటించారు.

కళాశాలలలో క్రమశిక్షణ: అధ్యాపకుని పాత్ర

ఉన్నత విద్యారంగంలో మనదేశం గణనీయమైన పురోభివృద్ధిని సాధించింది. విశ్వవిద్యాలయాలలో చెప్పబడుతున్న విద్య ప్రజలకు ఏమేరకు ఉపయోగపడుతున్నది అన్న విషయాన్ని పరిశీలిస్తే విద్యాలయాల సంఖ్యలోనైతేనేమి, విద్యార్థుల సంఖ్యలో నైతేనేమి, అధ్యాపకుల సంఖ్యలోనేమి-చాలా పెరుగుదల కన్పిస్తుంది.

విశ్వవిద్యాలయాలలో శాస్త్రశాఖల పరంగా అద్భుతమైన మార్పువుంది, ఆయాశాఖలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు, పిహెచ్. డి గ్రీలు కూడా ఎక్కువయ్యాయి.

ఇన్ని జరిగినా, విద్యార్థులలో అలజడి, ఆందోళన అలాగే వున్నాయి. క్లాసులలో పాఠాలు సరిగ్గా వినరు. గురువును స్థిమితంగా చెప్పనివ్వరు. అతడు చెప్పు పరిజ్ఞానాన్ని, క్లాసూ అక్కరలేదు. పాఠాలలో పనిలేదు అనే ధోరణిలో వుంటారు. సంవత్సరం పొడుగునా చదువు మినహా ఇంకో వ్యవహారంపైన అక్కర్లేనంత శ్రద్ధ చూపిందడానికి సిద్ధంగా వుంటారు.

అయితే, సంవత్సరం చివరిలో రాత్రింబవళ్ళు శ్రమపడి ఏదో ఒక విధంగా పరీక్ష స్కాపైపోతారు. క్లాసులో విద్యార్థి ఎలా వున్నా అతని డిగ్రీకి అడ్డులేకపోగా. క్లాసులో విద్యార్థి కుదురుగా లేకపోవడంవల్ల టీచరుకు కలిగే ఆవేదనకు అంతు లేకుండా పోతుంది, ముఖ్యంగా జూనియర్ లెక్చరర్లకు ఈ సమస్య చాలా బాధాకరమైనది. దీనికి కారణాలు స్థూలంగా రెండని చెప్పుకోవచ్చు. 1. చెప్పే విద్యలోని అప్రయోజకత్వం; 2. చెప్పే టీచర్లలో శక్తిలేమి ఎం.

విద్యా విషయమై, దేశంలో తీవ్రమైన చర్చలు జరుగుతున్నాయి దేశానికి ఎవికికరమైన విద్యావిధానాన్ని రూపొందించడానికి ప్రయత్నాలు మొదలయ్యేసూచనలు కనిపిస్తున్నాయని చెప్పుకోవచ్చు. ఈ పూట, ఈ క్షణం ఒక కొత్త విధానం అమల్లోకి వచ్చేస్తుందని ఆశించలేకపోయినా త్వరలోనే మన ఆశయాలకు, అవసరాలకు అనువైన విద్యావిధానం తయారవుతుందని చెప్పుకోవచ్చు పోతే. ఈ మధ్యలో విద్యాలయాలలో, ముఖ్యంగా ఉన్నత స్థాయిలో కళాశాలలలో తమ కర్తవ్య నిర్వహణకు అన్ని విధాలా శక్తివంతులైన ఉపాధ్యాయులను తయారుచేసి నియమించడం అవసరం

నేడు, కళాశాలల ఉపాధ్యాయ ఉద్యోగానికి కనీసార్హత ఆరాష్ట్రాలలో ఒకమంచిపోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ పరీక్షలో నాలుగవవంతు ప్రథమశ్రేణి లభించగా, బోధనానుభవం - అంటే, అదే విధమైన ఉద్యోగంలో కాలం గడిపి వుండడం-అదనపు అర్హతవుతున్నది. ఉపాధ్యాయుడుగా ఉపన్యాసకుడుగా నియమించడమేస్థితి. ఒక తరగతి విద్యార్థులను నిర్బంధపరచకుండా వారిగ్గోలల మధ్య తరగతి గదిలోనే కూర్చోబెట్టడంకాని, నియమితకాలం తర్వాత వాళ్ళ పరీక్షలో ప్రదర్శించవలసిన విజ్ఞానాన్ని-సిలబస్ ప్రకారం అందజేయగలిగి వుండాలన్న మాట.

ఈ పద్ధతిని, ఇందుకు కావలసిన ఓర్పును "ఉపన్యాసకుడు" నెమ్మదిగా, కొన్ని సంకల్పాలు ఇలా ఉద్యోగంచేసి సాధించుకోవలసి వుంటుంది కాగా, ఉద్యోగంలో కుదుమిలపడిన మొదట రోజులలో ఆయనకు కొరవడిన సామర్థ్యం వల్ల, విద్యార్థులు, విద్యాలయాలు ఇబ్బందిపడడం తప్పనిసరి.

ఇటు విద్యార్థిపై విద్యార్థుల విషయానికి వస్తే, "ఉపన్యాసం" వాళ్ళ పీకల్లో పడుతున్నదో లేదో తెలుసుకోవడానికి సాక్ష్యం ఎలా వున్నా, క్లాసులో వున్నంతసేపు ఉపన్యాసకునికంటే వాళ్ళు కళ్ళప్పగించి చూస్తూవుండే దాలు. మనసు దోచుకునే

మనవిద్యారంగం

వాళ్ళెవరూ మరో బెంచీలో తిరిగేవరకు అది మంచి కష్టమైన పనికాదు.

మొత్తంమీద అటు అధ్యాపకునికి, ఇటు విద్యార్థికి కాలహరణ మొక్కటే ప్రధాన వ్యాపకమై పోయింది. ఈ పరిస్థితులలో, పాఠం సరిగా చెప్పలేని టీచరు క్లాసులో పరుగులో వున్న పిల్లలను గంటసేపు కుదురుగా కూర్చోమనడం గొప్ప శిక్షే అవుతుంది. రాత్రి చూసిన సినిమా దృశ్యాలు మెదడు మీద వాలుతూ వుంటే. ఆసక్తి పుట్టించలేని అధ్యాపకుని ఉపన్యాసాన్ని ఆస్వాదించడాన్ని ప్రయత్నించడం గొప్ప విషయమే! దిన్న విద్యార్థులు నాదించలేకపోతే, తప్పకుండా వాళ్ళు తరగతిలో కుదురుగా వుండలేకపోతే ఆ పొరపాటు పూర్తిగా వాళ్ళదే అనడం పొరపాటే!

దురదృష్టవశాత్తు నేడు ఈ విషయం విస్మరించబడి, పరీక్షలలో ఫెయిలైనవారు పరిశీలనకు కాగలడు అన్న అభిప్రాయం బలపడివుంది. ఆ మాటకువస్తే విశ్వ విద్యాలయాలలో తమను అధ్యాపకులు టీచరు అని వ్యవహరించకుండా సేవకుడు అని పిలవడం అంతా లెక్చరర్లు, రీడర్లు, ప్రొఫెసర్లు, ఇందులో సీనియర్ టీచరుకు కనీసం పొట్టు మైన ఉద్యోగంలో కాలం గడిపి వుండడం-అదనపు అర్హతవుతున్నది. ఉపాధ్యాయుడుగా ఉపన్యాసకుడుగా నియమించడమేస్థితి. ఒక తరగతి విద్యార్థులను నిర్బంధపరచకుండా వారిగ్గోలల మధ్య తరగతి గదిలోనే కూర్చోబెట్టడంకాని, నియమితకాలం తర్వాత వాళ్ళ పరీక్షలో ప్రదర్శించవలసిన విజ్ఞానాన్ని-సిలబస్ ప్రకారం అందజేయగలిగి వుండాలన్న మాట.

ఈ పద్ధతిని, ఇందుకు కావలసిన ఓర్పును "ఉపన్యాసకుడు" నెమ్మదిగా, కొన్ని సంకల్పాలు ఇలా ఉద్యోగంచేసి సాధించుకోవలసి వుంటుంది కాగా, ఉద్యోగంలో కుదుమిలపడిన మొదట రోజులలో ఆయనకు కొరవడిన సామర్థ్యం వల్ల, విద్యార్థులు, విద్యాలయాలు ఇబ్బందిపడడం తప్పనిసరి.

ఇటు విద్యార్థిపై విద్యార్థుల విషయానికి వస్తే, "ఉపన్యాసం" వాళ్ళ పీకల్లో పడుతున్నదో లేదో తెలుసుకోవడానికి సాక్ష్యం ఎలా వున్నా, క్లాసులో వున్నంతసేపు ఉపన్యాసకునికంటే వాళ్ళు కళ్ళప్పగించి చూస్తూవుండే దాలు. మనసు దోచుకునే

వాళ్ళెవరూ మరో బెంచీలో తిరిగేవరకు అది మంచి కష్టమైన పనికాదు.

మొత్తంమీద అటు అధ్యాపకునికి, ఇటు విద్యార్థికి కాలహరణ మొక్కటే ప్రధాన వ్యాపకమై పోయింది. ఈ పరిస్థితులలో, పాఠం సరిగా చెప్పలేని టీచరు క్లాసులో పరుగులో వున్న పిల్లలను గంటసేపు కుదురుగా కూర్చోమనడం గొప్ప శిక్షే అవుతుంది. రాత్రి చూసిన సినిమా దృశ్యాలు మెదడు మీద వాలుతూ వుంటే. ఆసక్తి పుట్టించలేని అధ్యాపకుని ఉపన్యాసాన్ని ఆస్వాదించడాన్ని ప్రయత్నించడం గొప్ప విషయమే! దిన్న విద్యార్థులు నాదించలేకపోతే, తప్పకుండా వాళ్ళు తరగతిలో కుదురుగా వుండలేకపోతే ఆ పొరపాటు పూర్తిగా వాళ్ళదే అనడం పొరపాటే!

దురదృష్టవశాత్తు నేడు ఈ విషయం విస్మరించబడి, పరీక్షలలో ఫెయిలైనవారు పరిశీలనకు కాగలడు అన్న అభిప్రాయం బలపడివుంది. ఆ మాటకువస్తే విశ్వ విద్యాలయాలలో తమను అధ్యాపకులు టీచరు అని వ్యవహరించకుండా సేవకుడు అని పిలవడం అంతా లెక్చరర్లు, రీడర్లు, ప్రొఫెసర్లు, ఇందులో సీనియర్ టీచరుకు కనీసం పొట్టు

గ్రాడ్యుయేట్ క్లాసులలో క్రమశిక్షణ పెద్దసమస్య కాదు! ఎందుకంటే, వాళ్ళలో చాలామంది తమ పరిశోధనా వ్యాసాలు-ప్రకటించివున్నారు! ఎంతమంది డాక్టరేటు తయారుచేసి వున్నారు. అన్నదాన్ని బట్టి అతని శక్తిసామర్థ్యాలను అంచనా వేయడంతో, పిహెచ్.డి పట్టాలు పట్టడంతో, క్లాసులో వాతావరణం అందరికీ శ్రద్ధ తగ్గిపోతున్నది. అధ్యాపకులకి తమ పరిశోధిస్తున్న విషయం మీదనే దృష్టి వుంటుంది ఏమి మాట్లాడినా ఏకాగ్రత అంతా ఆ విషయంపైనే వుంటుంది (అవును ఈ వుద్యోగాలకు అభ్యర్థులను చేసే ఇంటర్వ్యూలలో కూడా ప్రశ్నలు ఎక్కువగా ఆ పరిశోధనా వ్యాసంగంపైనే, వ్యాసంపైనే వుంటాయి).

క్లాసులో అదుపు చేయలేని అధ్యాపకుడు, క్లాసు బయట శాంతిస్థాపన చేయగలదనుకోవడం హాస్యాస్పదం: కళాశాలలో ఏదైనా గొడవ జరిగితే, పిల్లలను అదలించడానికి ఏ అధ్యాపకుడు ముందుకు రాకపోవడంలో ఆశ్చర్యంలేదు ఆ గొడవంతా ప్రిన్సిపాలే, వైస్‌ప్రిన్సిపాల్ మానుకుంటారులే అని వదిలివేయడం. వాళ్ళు అప్పటింగా ఆదేశించినప్పుడు మాత్రమే తప్పనిసరై జోక్యం కలగజేసుకోవడం సామాన్యంగా జరుగుతున్నది.

ఈ పరిస్థితిపోవాలి కళాశాలలో క్రమశిక్షణకు. అందులో ప్రధానంగా, అధ్యాపక వర్గానికంటికి బాధ్యత అప్పజెప్పాలి అయితే, అది అధ్యాపకుని ఆదర్శప్రాయమైన వ్యక్తిత్వంవల్ల మాత్రమే సాధ్యమవుతుంది

"బ్రతకలేక బడివంతు"లన్న సామెత పాతబడిపోయింది ఇప్పుడు లెక్చరర్ వుద్యోగం జీవనోపాధ్యా కూడా మంచి వుద్యోగాలలో ఒకటిగా జరుగుతుంది జీతంతోపాటు లెక్చరర్ల సంఖ్యకి కూడా పెరిగింది. సంవత్సరానికి 180 రోజులు పని చేయడమొక్కటే కాదు. వారానికి 18 గంటలు. ఉదయం పదిన్నరనుంచి సాయంత్రం నాలుగుగంటలకు కాలేజి ఆవరణంలో వుండడమొక్కటే కాదు పనభారత విద్యార్థులని తయారుచేయడం తమకున్న మహోన్నతమైన బాధ్యత అన్నది కాలేజి లెక్చరరు గుర్తించాలి మారడికి పరిణతిచెందని విద్యార్థి కన్నా, అవసరమైన మన సత్తాన్ని ఉపాధ్యాయుడవల్లనే దేశానికి హాని ఎక్కువ.

—శ్రీ భాస్కరవేణుగోపాల్

జనతా చీరెల కోసం విపరీతమైన రద్దీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ డిసెంబరు 20— జనతా చీరెలకు విపరీతమైన గిరాకీ ఏర్పడింది 14 రూపాయల 50 పైసలకు లభించే ఈ చీరెలను తుపాను బాధితులకు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రయత్నాలు సంస్థలకూడా పెద్దమొత్తం కొనుగోలు చేయాలంటే అవి లభించడం దుర్లభం అవుతున్నది

జనతా చీరెలను విక్రయిస్తున్న ఆంధ్రప్రదేశ్ చేనేత సహకారసంఘం (అప్కో) కార్యాలయ వద్ద తిరిగిపోవడంతో వీటిని పెద్దమొత్తాన ఉత్పత్తి చేయవలసిందిగా ప్రాథమిక చేనేత సంఘాలను కోరుతున్నది

ఈ సంస్థ తుపాను బాధితులకు అందచేసేందుకు అధికారులకుగాని, అనధికారులకుగాని దాదాపు లక్ష జనతా చీరెలను సరఫరా చేసింది ప్రస్తుతం ఈ సంస్థవద్ద ఇవిలేకపోవడంతో అంతకంటే దరఖాస్తు అయిన పేరే చీరెలను 25 పేలమ ఒక సందర్భంలో అందజేసింది

చీరెలతోపాటు జనతా రోపకులను కూడా ఈ సంస్థ సరఫరా చేసింది. ఇవికూడా లక్షన్నరకు పైగా అయిపోయాయి

వీటి మొత్తం విలువ 61 లక్షల రూపాయల వుంటుంది ఇందులో దాదాపు 18 లక్షల రూపాయల విలువకలిగిన 60 వేల చీరెలను, 50 వేల జతల రోపకులను అప్కో సంస్థ విరాళంగా ఇచ్చింది ఇందియన్ కాటన్‌మిల్స్ ఫెడరేషన్ ఈ 16 లక్షలను విరాళంగా ఇచ్చింది

మొత్తం లక్ష చీరెలలో 38 వేల కృష్ణాజిల్లా అధికారులు, 20 వేల చీరెలు గుంటూరు జిల్లా అధికారులు కొనుగోలు చేశారు అప్కో సంస్థ 16 వేల చీరెలను కృష్ణా జిల్లాకు 20 వేల చీరెలను గుంటూరు జిల్లాకు, వేరు వేల చీరెలను ప్రకాశం జిల్లాకు విరాళంగా అందజేసింది

సంక్రాంతి పండుగకోసం పట్టాలు తయారీలో నిమగ్నమైన ప్రాథమిక చేనేత సంఘాలను జనతా చీరెలు, రోపకులను అప్కోకు అప్పజెప్పారు.

జనతా చీరెలు 14-60 పైసలకు, రోపకులు 14-35 పైసలకు అప్కో విక్రయిస్తున్నారని ప్రాథమిక సంఘం నుంచి 22 రూపాయలకు కొనుగోలుచేస్తున్నది కేంద్ర ప్రభుత్వం మిలకకు రూపాయి పంచుకున్నప్పటికీ ఇస్తున్నది అయినప్పటికీ జనతా చీరెలు, రోపకులు జతకు రూపాయి అప్కో నష్టపోతున్నవని. ఈ నష్టం కాక రవాణా ఖర్చులు కూడా తానే భరిస్తున్నదని అప్కో అధికారి ఒకరు చెప్పారు.

తుపాను బాధితులకు అందజేయడానికి అందుబాటు దరలో వున్న నష్టాలు జనతా చీరెలు, రోపకులు మాత్రమే. వీటి బాధ్యతకూడా ఎవరూ తీసుకోవడం లేదు. ఆక్షేపించింది దుప్పట్లు మాత్రం 15 పండలకు మించి అప్కోకు అప్పజెప్పారు.

పోర్టు వార్తలు

పరుచూరు ప్రాంతం రైతులసమస్య

ప్రకాశంజిల్లా పరుచూరు పర్యాలో దాదాపు 60 వేల ఎకరాలలో ప్రభుత్వం పేయిం జరిగింది ప్రభుత్వం పూర్తి కావు మీద పూడిగా వచ్చిన పెనుతుపాను పంటను పొట్టన బెట్టుకున్నది ప్రస్తుతం మోదుగు మాత్రమే మిగిలివున్న ప్రతి చేలను రైతులు ఎకరానికి 70 రూపాయల అప్పుతో పీకివేయడం జరుగుతున్నది రైతులు తీవ్రనిరాశ నిస్పృహలతో ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వారు ఈ ప్రాంత రైతులకు ఏమాత్రం ఆర్థిక సహాయం చేయకి, ఎరువులు, పురుగు మందులు మాత్రం అప్పు పద్ధతిపై ఇవ్వడానికి నిర్ణయించారు ఈ నిర్ణయం ఎంతమాత్రం రైతుకు ఉపయోగంకాదు. ప్రతి ఎంది పూర్తిగా ధ్వంసమయిపోయిన పరుచూరు ఎరువులు పురుగు మందులు మాత్రమే ఇవ్వడం వలన ఏ మాత్రం ఉపయోగంలేదు జీవనానికి కూడా ఏ మాత్రం ఆధారంలేని ఈ ప్రాంతం రైతును ప్రభుత్వంవారు వెంటనే ఆదుకొని, మరో పంట వేసుకొనడానికి విత్తనాలు, తదితర పద్దెనిమిది అర్హతలకాను తక్షణం ఎకరానికి పెయ్యిరూపాయలు పరిహారం. 1 600 రూపాయలు దీర్ఘకాలిక బుణం మంజూరుచేయాలని కోరుతూ 22వ తేదీన హైదరాబాదులో అసెంబ్లీ ఎదట ఈ ప్రాంతం రైతులు ప్రదర్శన చేయడానికి నిర్ణయించారు.

కావున ప్రభుత్వం వారు ఈ యథార్థ దయనీయ పరిస్థితులు గమనించి వెంటనే తగు ఏర్పాట్లు చేయాలని ప్రార్థిస్తున్నాను

దాగంటి సుబ్బారావు పర్చూరు

గమ్యంచేరని దరఖాస్తు

శ్రీకాకుళం జిల్లా, పెక్కలి తాలూకా లోని మర్రిపాడు గ్రామంనుంచి రాతపురంనకు రోడ్డు కావలెనని కిలెట్టి రుకు దరఖాస్తు పెట్టాము కిలెట్టి రుకు దానికి సమ్మతించి దానిపై సంతకంచేసి ఏ ఏ కి ఇచ్చారు ఏ ఏ నుంచి దరఖాస్తు జిల్లా పరిషత్ ప్లానింగ్ గ్రూపుకు పంపగోరుతున్నాను.

ఇజ్జ విశ్వనాథం రొంకపురం

సరిగా సహాయం అందని అభాగ్యులు

తుపానువల్ల చింతపూడి తాలూకాలో మృతులసంఖ్య పెద్దగాకలిగియుంటా కోతకు వచ్చిన పంటంతా రాలిపోయి, వుండున్న గుడిసెలు కూలిపోయి చెట్టుకింద, మొండిగోడల మధ్య పరుల ఇళ్ళలో అభాగ్య జీవులు తలదాచుకుంటున్నారు. వీరికి ప్రభుత్వంద్వారా అందిన ఆర్థిక సహాయం చాలా స్వల్పం అంతేకాక చాలాచోట్ల సహాయం పొందినవారు తిరిగి పొంది

ఫిలిం సెన్సార్‌షిప్‌పై 2 నెలలలో తుది నిర్ణయం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20 — ఫిలిం సెన్సార్‌షిప్ కోసం నవరించిన మార్గదర్శక సూత్రాలను వచ్చే రెండు నెలలలో ఖరారు చేయడం జరుగుతుందన్న ఆశాభావాన్ని కేంద్ర సమాచార, ప్రసార శాఖల మంత్రి శ్రీ ఎల్. కె. అద్వానీ వ్యక్తంచేశారు.

నష్టువిడువులు లేని, అవాస్తవికమైన ఆదేశాలతో వున్న సెన్సార్ షిప్‌ను మార్చడానికి ఈ కొత్త మార్గదర్శక సూత్రాలు తోడ్పడగలవని ఆయన అన్నారు.

మళయాలం వారపత్రిక "కేరళశబ్దం"కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాటాడుతూ; సెన్సార్ షిప్‌ను పూర్తిగా ఎత్తివేయడం అవాస్తవికం కాగలదని ఆయన అన్నారు. ఏతిం పరిశ్రమలోని వ్యక్తులతో తాను చర్చలు జరిపిన కాలంలో "సెన్సార్‌షిప్‌ను వుంచాలన్న ఏకాభిప్రాయాన్నివారు వ్యక్తం చేశారని ఆయన తెలియజేశారు.

సమాచార్ విభజన గురించి మాట్లాడుతూ, ఒకసారి యథాతథ స్థితిని పునరుద్ధరిసే, తమ విధానాలను, కార్యక్రమాలను అభివృద్ధికి, విస్తరణకు ప్రణాళికలను రూపొందించుకోవడానికి వార్తా సంస్థలకు స్వేచ్ఛ లభిస్తుందని శ్రీ అద్వానీ తెలియజేశారు. వార్తా సంస్థలు సహాయాన్ని కోరితే వారి స్వేచ్ఛకు ఆటంకం కలిగించకుండా అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం బిచ్చితంగా అందజేస్తుందని కేంద్ర మంత్రి వెల్లడించారు.

గొట్టపుబావుల నిర్మాణానికి సబ్సిడీ : కేంద్ర మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 20— సామాజిక ప్రయోజనాల కోసం అవసరమైన చోట్ల నెలకొల్పే గొట్టపుబావులకు 50 శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఎస్. ఎన్. బర్నాలా విన్నలోక్‌సభలో శ్రీ ఆర్. ఏ. చౌదరికి సమాధానంగా చెప్పారు. వ్యక్తులు నెలకొల్పే గొట్టపుబావులకు 25 శాతం సబ్సిడీ ఇస్తున్నట్టు ఆయన చెప్పారు.

గతంలో వలెనే ఈ ఏడాదికూడా 1,50,000 గొట్టపు బావులు నిర్మించడం జరుగుతుందని, స్వంతంగా, వ్యక్తిగత స్థాయిలో గొట్టపుబావులు నిర్మించుకోలేని వారు ప్రభుత్వాన్ని సహాయం కోరవచ్చునని మంత్రి వెల్లడించారు. అవసరమైన సహాయం చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.

రైల్వే ఉద్యోగులకు బోనస్ సౌకర్యం

కేంద్ర మంత్రికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 20 — దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు శ్రీయుతులు ఎ. వి. కె. చైతన్య, ఎన్. సుదర్శన్, వి. ఈశ్వరరావు, జి. వెంకటరమణయ్య, ఎస్. వి. సుబ్బరాజు, శేషభాషన్, ఇతర కార్యవర్గ సభ్యులు ఇటీవల ఇక్కడ రైల్వే మంత్రి శ్రీ మధు దండావతెను కలుసుకుని, ఆయనకు వినతి పత్రాన్ని సమర్పించారు. తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటనకై విజయవాడ వెళుతూ శ్రీ దండావతే ఇక్కడ ఆగారు.

రైల్వే ఉద్యోగులకు బోనస్ సౌకర్యం కల్పించాలని, ఇతర కేంద్ర ప్రభుత్వశాఖల ఉద్యోగులతో సమానంగా రైల్వే ఉద్యోగులకు వేతనాలు ఇవ్వాలని కోరుతూ దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్ యూనియన్ కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించింది.

అఖిలభారత రైల్వే ఉద్యోగుల సమాఖ్య రైల్వే మంత్రి మధ్య గతనెల తొమ్మిదవ తేదీన ఢిల్లీలో జరిగిన చర్చల వివరాలను వెల్లడించడంలో జాప్యం జరుగుతున్నందుకు మజ్దూర్ యూనియన్ తన విరసను వ్యక్తంచేసింది.

తుపానువల్ల 2 కోట్ల రూపాయల విలువైన పశువుల మృతి

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబరు 20 — ఇటీవలి తుపానువల్ల 2-20 కోట్ల రూపాయల విలువైన పశుగణాలు మృతి చెందినట్టు పశుగణాభివృద్ధి డైరెక్టోరేట్ వెసిన తాత్కాలిక అంచనాలవల్ల తెలుస్తున్నది.

ఈ నెలాఖరుకు పశుగణాల సమగ్ర పూర్తి వివరాలు అందగలవని పశుగణాభివృద్ధి శాఖ డైరెక్టర్ తెలియజేశారు. మొత్తం కోస్తా జిల్లాలలో 2.30 లక్షల పశువులు, 3.44 లక్షల గొర్రెలు, పందులు కోళ్ళు వంటివి మరణించాయి.

కృష్ణా జిల్లాలో 1.20 కోట్ల రూపాయల విలువైన 20 వేల పశువులు. వందేల గొర్రెలు, 30 వేల కోళ్ళు, 600 పందులు మరణించాయి. గుంటూరు జిల్లాలో 9,100 పశువులు, 10,400 గొర్రెలు, 6.230 పందులు, 50 వేల కోళ్ళు మరణించాయి. ప్రకాశం జిల్లాలో వెయ్యి పశువులు, 10,500 ఇతర జంతువులు మరణించినట్టు అంచనా.



అటవీశాఖ నిర్మించిన 15 తాత్కాలిక ఆశ్రయాలలో ఇది ఒకటి. కమ్మనపాలెం గ్రామంలో నిర్మించిన ఈ షెల్టర్‌కు ఇంకా టార్పాలిన్ వేయవలసివుంది.

శ్రీమతి ఇందిరా గాంధి వర్గంపై క్రమశిక్షణ చర్యలు గైకొనే అవకాశం

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— ఇక్కడ శ్రీమతి ఇందిరాగాంధివర్గం సమావేశం ఏర్పాటుచేసిన కాంగ్రెసువాదులు. ఆ సమావేశంలో పాల్గొనేవారు క్రమశిక్షణ చర్యలకు లోనయ్యే అవకాశాలు వున్నాయి.

సమావేశం ఏర్పాటు చేయాలన్న శ్రీమతి గాంధి వర్గం చర్యను అధిష్ఠాన వర్గం తీవ్ర విషయంగా పరిగణిస్తున్నట్టు తెలుస్తున్నది. సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నవారు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలోని క్రమశిక్షణ నిబంధనలను అతిక్రమించారని అధిష్ఠానవర్గం భావిస్తున్నది. వారిపై క్రమశిక్షణ చర్యలు గైకొంటే ఆశ్చర్యపోనవసరంలేదు.

గత రెండు నెలలుగా జరుగుతున్న పార్టీ వ్యతిరేక చర్యలను పరిశీలించడంలో అధిష్ఠాన వర్గం చాలా ఎక్కువ ఓర్పును ప్రదర్శించిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

ఇక్కడ సమావేశ మవుతున్న కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు శ్రీమతి గాంధి వర్కింగ్ కమిటీకి రాజీనామా అనంతరం ఉత్పన్నమైన పరిస్థితి గురించి, శ్రీమతి గాంధి వర్గం జరుపుతున్న సమావేశం గురించి పరిశీలిస్తుంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ బ్రహ్మానందరెడ్డికి శ్రీమతి గాంధి పంపిన రాజీనామా లేఖను, దానికి ఆయన జవాబును బోర్డు పరిశీలిస్తుందని అనుకుంటున్నారు.

శ్రీమతి గాంధి ఈ నెల తొమ్మిదవ తేదీన లేఖ వ్రాసి ఆ మరుసటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి మూడు గంటల సేపు హాజరుకావడంవల్ల అధిష్ఠానవర్గం ఆశ్చర్యపోయినట్టు తెలుస్తున్నది. డిసెంబరు పదవ తేదీన జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశంలో శ్రీమతి గాంధికర్ణాటక సమస్యపై చర్చలో ప్రముఖంగా పాల్గొన్నట్టు కూడా తెలుస్తున్నది.

శ్రీమతి గాంధి రాజీనామా తిరుగుబాటు కాంగ్రెస్ వారిలో స్థయిర్యాన్ని పెంపొందించడం కోసం నిర్దేశించినట్టిదనవని ఆమెను వ్యతిరేకించే కాంగ్రెస్‌వాదు అభిప్రాయ పడుతున్నారు.

కాంగ్రెసువాదులలో తనకుగల మద్దతు, సానుభూతి ఎంతమేరకు వుందనే విషయం శ్రీమతి గాంధి తెలుసుకొనగోరుతున్నారని కూడా వీరు అభిప్రాయపడ్డారు.

వర్కింగ్ కమిటీనుంచి బయటకి రావాలన్న నిర్ణయం శ్రీమతి గాంధియే తీసుకున్నందున, 1969 కాంగ్రెస్ చీలికకు ముందు సందర్భంలో వలె ఆమెను ఎవరూ బయటికి గెంటివేయకపోవడం వల్ల, ఆమె తన రాజీనామా ద్వారా కాంగ్రెస్‌వాదులలో ఎటువంటి సానుభూతి పొందలేకపోయారనేది సాధారణ అభిప్రాయం.

సోషలిస్టుఫోరం విజ్ఞప్తి

[1వ పేజీ తరువాయి]

ఎస్. పి. పదీషర్, బి.ఎన్. శర్మ హాజరైనారు.

ప్రజాస్వామ్యం, సెక్యులరిజం, సోషలిజం, అలీన విధానం అన్న మన జాతీయ లక్ష్యాలను నీరుగార్చుతున్న జనతా ప్రభుత్వానికి, విడిపోయిన కాంగ్రెస్ ప్రత్యామ్నాయం కాజాలదని తీర్మానంలో పేర్కొన్నారు.

పార్టీలో కొనసాగుతున్న అవమార్గాలు, దానివల్ల దేశం పార్టీ పొందిననష్టాలు తనకు తెలుసునని ఫోరం పేర్కొంది

దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో అధికారంలో వున్న జనతాపార్టీ అసమర్థత వెల్లడైందని తీర్మానంలో తెలిపారు. జనతా ప్రభుత్వ పాలనలో అభివృద్ధి నిరోధక శక్తులు అధిక్యత ప్రమాదం ఎర్పడిందని ఫోరం హెచ్చరించింది.

ఫరీద్‌కోట ఉప ఎన్నికలో అకాలీదళ్ ఆధిక్యత

చండీగఢ్, డిసెంబర్ 20—ఫరీద్‌కోట నుంచి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో అకాలీదళ్ అభ్యర్థి శ్రీ బల్వంత్ సింగ్ రమోవాలియా తనసమీపకాంగ్రెస్ ప్రత్యర్థి శ్రీ మేజాసింగ్ సాంధుపై 29 వేల అధిక్యతతో వున్నారు.

గవర్నర్ విజ్ఞప్తి

[1వ పేజీ తరువాయి]

ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు.

సాంఘిక సేవాసంస్థల తరఫున శ్రీ విజయ్ మరియాదాన్, రోటరీ మాజీ గవర్నరు శ్రీ ఉమామహేశ్వరరావు కాంగ్రెసు పార్టీ తరఫున శ్రీ చింతలపాటి, బాగార్జున యూనివర్శిటీ అధ్యాపకుడు శ్రీ హనుమంతరావు ప్రభృతులు వినతిపత్రాలను, తాము చేస్తున్న కార్యకలాపాల వివరాలను వెలియజేశారు.

పల్లెతిన్న ప్రాంతాలలో కళాశాల ఫీజులు రద్దుచేయాలని నాగార్జున యూనివర్శిటీ విద్యార్థి సంఘం గుంటూరులో వినతి పత్రాన్ని సమర్పించారు.

పెన్షనున్న అన్ని వర్గాల ప్రజలకు తగు సహాయం చేయడమే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యమని, తాము అందరు కృషిచేయగలమని గవర్నరు హామీ ఇచ్చారు.

తొలుత గవర్నరు పట్టణంలోని ఇందిరా నగర్ మురికివాడను సందర్శించారు. పరదనిటిసుంచి సంరక్షణకు అడ్డుకట్ట కట్టాలని గవర్నరును అక్కడి ప్రజలు కోరగా, కేంద్ర ప్రభుత్వం పది లక్షల రూపాయలను ఆ కార్యక్రమానికి మంజూరు చేసిందని ఆమె చెప్పారు.

ఆస్తిపన్ను వసూలు వాయిదా

ఆ తర్వాత పత్రికా విలేకరుల సమావేశంలో గవర్నరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహాయ కార్యక్రమాలకు కేంద్రాన్ని ఎక్కువ నిధులు కోరిందని, విశాఖ హృదయంగల ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి అవసరమైన తగు నిధులను సమకూర్చగలదనే దృఢ విశ్వాసాన్ని ఆమె వెలిబుచ్చారు.

తుపాను దెబ్బతిన్న ప్రాంతాలలోని మునిసిపాలిటీలలో ఆస్తిపన్ను వసూలు వాయిదా విషయం రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడగలమని గవర్నరు హామీఇచ్చారు.

దెబ్బతిన్న రైతులు కూలీలు తదితర వృత్తి పనివారలు పూర్తిగా కోలుకోవడానికి ఒక దీర్ఘ కాలిక ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని గవర్నరు సూచించారు.

బెంగాల్, మహారాష్ట్ర, కేరళ, బీహార్ తదితర రాష్ట్రాల గవర్నర్ల ఆధ్వర్యంలో సహాయక సంఘాలు ఏర్పడి, మనకు కావలసిన సహాయాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నారని ఆమె అన్నారు.

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సదవగాహన వున్నదని గవర్నరు అన్నారు రైతుల విషయంలో కూడా తాము కృషి చేయగలమని గవర్నరు హామీ ఇచ్చారు

రాజ్‌కోట్‌లో జనతా అభ్యర్థి విజయం

రాజ్‌కోట్, డిసెంబరు 20 — రాజ్‌కోట్ నుంచి లోక్‌సభకు జరిగిన ఉపఎన్నికలో జనతా అభ్యర్థి శ్రీ చిమన్‌భాతాని సమీప ప్రత్యర్థి, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అరవింద్ పటేల్‌పై 49,543 ఓట్ల మెజారిటీతో గెలుపొందినట్లు పిన్నఇక్కడఅధికారికంగా ప్రకటించారు

వ్యక్తిపూజను విడనాడితేనే కాంగ్రెసుకు మనుగడ

—శ్రీ ఉన్నికృష్ణన్ ప్రభృతుల హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 20— సంస్థకు అండగా నిలబడి పార్టీని చీల్చివారి, విచ్ఛిన్నకుల కార్యకలాపాలను భగ్నం చేయాలని శ్రీ పి. ఉన్నికృష్ణన్ నాయకత్వాన కాంగ్రెసులోని పదకొండుమంది వామపక్షీయులు విన్న కాంగ్రెసువాదులను విజ్ఞప్తిచేశారు.

కార్యవర్గ సభ్యత్వానికి ఆమె రాజీనామాఇచ్చినతరువాత శ్రీమతి ఇందిరాగాంధి వర్గం పదన్ను ఏర్పాటుచేయడం, కాంగ్రెస్ పార్టీని చీల్చాలన్న ప్రతిపాదనకు నిర్దిష్ట రూపం ఇచ్చినట్టు కనిపిస్తున్నదని వారు విన్న చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

తామగాక, శ్రీయుతులు ఆర్. పుత్రా, వేదవ్రత బారువా, వాయిలార్ రవి, సుగత రాయ్, శంకర్ దయాళ్ సింగ్, సూర్యనారాయణ, శ్రీమతి సుభద్రా జోషీల పేరుతో శ్రీ ఉన్ని కృష్ణన్ విన్న మధ్యాహ్నం ఆ ప్రకటన విడుదల చేశారు. శ్రీ సింగ్, శ్రీమతి జోషీగార మిగిలిన వారందరూ పార్లమెంటు సభ్యులు.

వ్యక్తి ఆరాధనను తిరస్కరించడంద్వారా మాత్రమే, పార్టీలో ప్రజాస్వామిక పని విధానాన్ని పటిష్ఠం చేయడం ద్వారా మాత్రమే దేశాన్ని సౌష్ఠవంగా పైపుకు కాంగ్రెసు తీసుకువెళ్ళగలుగుతుందని వారన్నారు.

సొంత ముఠా ఏర్పాటు యత్నం

బొంబాయి, డిసెంబరు 20— కాంగ్రెసు కార్యవర్గ సభ్యత్వానికి శ్రీమతి ఇందిరా గాంధి రాజీనామా చేయడాన్ని ప్రసావించి మాజీ పార్లమెంటు సభ్యుడు, కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ మహారాష్ట్ర శాఖ కన్వీనర్ శ్రీ శశిభూషణ్, "సొంత ముఠా ఏర్పాటుకు ఆమె ప్రయత్నిస్తున్నారు" అని వివర్శించారు.

కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆమె వంశపారంపర్యంగా ఆమెకు ఆ మార్గానికి తీసుకెడుతున్నారని ఆయన అన్నారు

రాజీనామా విషయం పునఃపరిశీలన చేసుకోమని కోరు కొంతమంది అడగవచ్చు. ఆమె పునఃపరిశీలన చేసుకొంటూనే దేవకాంత బరువా, వర్దార్ స్వర్ణ సింగ్‌ల నాయకత్వాన్ని ఆమె వ్యతిరేకించారు, ఇప్పుడు, వారి ఆధ్యక్ష పదవి నుంచి శ్రీ బ్రహ్మానందరెడ్డిని తొలగించడానికి ఆమె ప్రయత్నిస్తున్నారు." అని శ్రీ భూషణ్ చెప్పారు.

"ఆనిధంగా ప్రవర్తించడానికి కాంగ్రెస్ వాదులేమైనా కూలీలా?" అని ఆయన ప్రశ్నించారు.

చేసిన తప్పులకు పార్టికి, దేశానికి ముందుగా ఆమె క్షమాపణ చెప్పుకోవాలని ఆయన అన్నారు.

పార్లమెంటరీబోర్డు సమావేశం వాయిదా

(1వ పేజీ తరువాయి)

సందిగా ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్‌కు శ్రీ బ్రహ్మానందరెడ్డి పంపిన లేఖకు శ్రీ బ్రహ్మానంద ఎలా సమాధానం నిచ్చినదీ, ఆ జవాబు గురించికూడా పార్లమెంటరీ బోర్డు చర్చించవలసిన వుంది

సదస్సు ఉద్దేశం శ్రీమతి గాంధి జరిపిన సమావేశానికి శ్రీ దేవరాజ్ హాజరుకాకపోవడం విశేషం

కాంగ్రెసులో "గందర గోళం" పోయిన తర్వాత శ్రీ బ్రహ్మానందరెడ్డి గాంధివర్గంలో చేరతారని. ఆయన గాంధికి విధేయుడుగా వున్నప్రకటించారని శ్రీమతి గాంధి ఆరోపించారు శ్రీబ్రహ్మానందరెడ్డితోపాటు సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ పటేల్ కూడా తమ వర్గంలో ఆశిస్తున్నట్టు వారు చెప్పారు.

ఉదయం శ్రీ అంతులే గారి "సమిజ్" సమావేశం రాష్ట్రాలకు చెందిన సందర్భం వుండడం పాల్గొన్నట్టు వారు 94 నిమిషాల సమావేశంలో శ్రీమతి గాంధికి దుకు విమర్శనాత్మకమైనవి.

శ్రీమతి గాంధి జమ్మూ ఆలయంలో అర్చనలకు తన కొత్త కాంగ్రెసు, షేక్ నేషనల్ కాన్ఫరెన్స్‌ల మధ్య గురించి కాశ్మీర్ ముఖ్యమంత్రి కూడా జరపారు.

టర్కిమన్ గేటువద్ద విధ్వంసం

[1వ పేజీ తరువాయి]

రివాల్వర్లతో కాల్పులు జరిపారని ఆయన అన్నారు.

ఇందిరప్పుపై కూర్చున్న ఒక యువతి దిల్లీ మేజిస్ట్రేట్ కాల్చివేయడం తనకు తెలుసని ఆయన అన్నారు.

"ఇతరులకన్నా తాము మరింత క్రూరంగా మెలగగలమనే సంజయ్ గాంధి ఎదుట ప్రదర్శించాలన్న ప్రతి అధికారి ఆత్రపడ్డాడు అని ఆయన అన్నారు.

జామా మసీద్ ప్రాంతంలో గృహాల విధ్వంసం

సంజయ్ గాంధి స్వయంగా కలుసుకొన్నందునే జామా మసీద్ ప్రాంతంలో గృహాల విధ్వంసంలో ఆయనకు ప్రమేయం వున్నట్టు తనకు తెలిసిందని సంఘ సేవకుడు, జర్నలిస్టు అయిన శ్రీ ఇందర్ మోహన్ వివరించారు.

శ్రీమతి రాజేందర్ సింగ్ సౌజన్యం

ఢిల్లీ నగరాభివృద్ధి వంతపై దావాను ఉపసంహరించుకో వలసిందిగా విర్బంధపెట్టినట్టు కాపాడేరాకు చెందిన ఒక ప్యాక్టరీ యజమాని తనపై చేసిన ఆరోపణలు అసత్యమని విరాధరమని నగరాభివృద్ధి సంస్థ అధికారి శ్రీమతి రాజేందర్ సింగ్ నేడు తమ పత్రికలో చెప్పారు.

'కాంగ్రెసు పార్టీ నాయకత్వం పని తీరుతెన్నులపై శ్రీమతి గాంధి ఆరోపణలు నిజంకావు' : శ్రీ బ్రహ్మానందరెడ్డి భావన

("ఆంధ్రజ్యోతి"ప్రతినిధి)

న్యూఢిల్లీ, డిసెంబరు 20 — ప్రస్తుత పార్టీ నాయకత్వం పని తీరు తెన్నులపై శ్రీమతి గాంధి ఆరోపణలు నిజంకావని, అని ఆమె ఊహాగానాలేనని అని పార్టీలో ఎటువంటి చీలికకు దారితీయజాలవని కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు కాను బ్రహ్మానందరెడ్డి భావిస్తున్నారు.

నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ; కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నుంచి రాజీనామా చేయాలన్న తన నిర్ణయాన్ని తెలియజేస్తూ శ్రీమతి గాంధి వ్రాసిన లేఖను తాను త్వరలో సమాధానం వ్రాయనున్నట్టు ఆయన వెల్లడించారు. తీవ్రమైనదిగా పరిగణించే ఎటువంటి చర్యను తాను గైకొనబోనని ఆయన స్పష్టం చేశారు.

తన మంత్రివర్గ సహచరుడు శ్రీ అజిత్ సింగ్ పై క్రమశిక్షణా చర్యలు గైకొనవలసిందన్న కాంగ్రెసు అధ్యక్షుని ఆదేశాలను అమలుపరచడానికి కర్ణాటక ముఖ్యమంత్రి నిరాకరించినందువల్ల తరువాత గైకొనవలసిన చర్యలను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పరిశీలిస్తుందని ఆయన చెప్పారు శ్రీమతి గాంధి రాజీనామా విషయం కూడా చర్చకు రావచ్చు

శ్రీమతి గాంధి రాజీనామా లేఖపై ఢిల్లీలో వున్న కాంగ్రెసు నాయకులతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చర్చలు జరుపుతుండగా, ప్రత్యర్థి వర్గంపన్నాహ సమావేశానికి తన వ్యూహాన్ని సన్నద్ధం చేసుకుంటున్నది

శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకున్న వారిలో వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీయుతులు ఎస్. ఎస్. రే. సయ్యద్ మీర్ ఖాసిం. వ్యర్థణ్ సింగ్, వి. సుబ్రహ్మణ్యం, మరికొందరు ఎం. పి. లు వున్నారు.

శ్రీమతి సత్పతిపై మరొక క్రిమినల్ కేసు

కటక్, డిసెంబరు 20— విశ్వాసాన్ని భగ్నంచేయడం, మోసం, అధికార దుర్వినియోగం ఆరోపణలతో మాజీ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని సత్పతిపై విజిలెన్స్ పోలీసులు నిన్న తాజాగా మరొక క్రిమినల్ కేసు పెట్టినట్టు ఇక్కడ విజిలెన్స్ పోలీసు వర్గాలు తెలియజేశాయి.

మాజీ కాంగ్రెస్ ఎం.పి. శ్రీ శ్యామసుందర్ మహాపాత్ర కటక్ డి.వి.జి.వి విజిలెన్స్ పోలీసు సూపరింటెండెంట్ వద్ద దాఖలు చేసిన అభియోగ ప్రాతిపదికగా ఈనెల 14వ తేదీన కేసు నమోదు అయ్యింది.

ఆయిల్‌టాంకర్, బస్సు ఢీ : — 30 మంది మృతి

మాంఘీర్, డిసెంబరు 20 — ఇక్కడికి సమీపంలోని హగారియావద్ద జాతీయ రహదారిపై ఒక ఆయిల్‌టాంకర్, ప్యాసెంజర్ బస్సుఢీ కొనగా కనీసం 30 మంది మృతి చెందారు, మరి పెక్కుమంది గాయపడినట్టు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ సూపరింటెండెంట్ హుటాహుటిన ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్ళారు. రెండు వాహనాల డ్రైవర్లు మరణించారు.

హౌరా–బొంబాయి మెయిల్‌లో అగ్నిప్రమాదం: ఒకని మృతి

బొంబాయి, డిసెంబరు 20 — హౌరా నుంచి నాగపూర్‌మీదుగా ఇక్కడకు వస్తున్న మెయిల్‌లో నిన్నఉదయం నుమ్మిత్ మన్మాడ్ స్టేషన్ల మధ్య అగ్ని ప్రమాదం సంభవించి ఒక రైల్వే ఉద్యోగి మృతి చెందారు ఒక ప్రయాణికునికి గాయాలు తగిలాయి,

లా కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ ఖన్నా నియామకం

న్యూఢిల్లీ, డిసెంబరు 20 — సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ హెచ్. ఆర్. ఖన్నా కొత్తగా ఏర్పడిన లా కమిషన్‌కు గౌరవాధ్యక్షుడిగా నియమితులైనారు.

న్యాయశాఖ సహాయ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ నిన్న ఈ విషయం రాజ్యసభలో ప్రకటించారు. లా కమిషన్ కార్యదర్శిగా శ్రీ పి. ఎం. బాషి వ్యవహరిస్తారు.

'మారుతీ కారు నమూనాపై క్షుణ్ణంగా పరీక్ష జరగలేదు' : గుప్తా కమిషన్‌ముందు వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబర్ 20— కొన్ని తీవ్రలోపాలున్న దృష్ట్యా శ్రీ సంజయ్‌గాంధి నమూనాకారును తాము పూర్తిగా వ్యతిరేకిస్తామని 1971 అక్టోబరు నుంచి 1974మార్చి వరకు మారుతిసంస్థ చీఫ్ ఎగిక్యూటివ్‌గా పనిచేసిన వింగ్ కమాండర్ ఆర్. హెచ్. చౌదరి విన్న గుప్తా కమిషన్‌కు తెలియజేశారు

జస్టిస్ ఎస్. సి. గుప్తా అధ్యక్షతన మారుతి వ్యవహారాలపై దర్యాప్తు జరుపుతున్న ఏకసభ్య సంఘం ముందు సాక్ష్యమిస్తూ, అహమద్ నగరలోని వాహనాల పరిశోధన, అభివృద్ధి సంస్థకు పరీక్షకోసం పంపిన మారుతి నమూనా కారులో అమర్చిన ఇంజన్‌ను, ఎత్తుపు జర్మనీ నుంచి దిగుమతి చేసుకున్నట్టు ఆయన వెల్లడించారు.

కమిషన్ న్యాయవాది శ్రీ ఎస్. వి. మాలిక్ వెసిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సంజయ్‌గాంధి నమూనాకారును తాము పరిశోధన అభివృద్ధి సంస్థ చేయించినన్ని పరీక్షలు సక్రమంగా చేయలేదని ఆయన తన సాక్ష్యంలో ఆరోపించారు.

ఆ కారు ఎన్నిమైళ్ళు వెళ్ళగలిగిందో పరీక్షించలేదనే విషయాన్ని మాత్రమే నేను చెప్పగలను అని ఆయన అన్నారు.

కార్ల తయారీపై శ్రీ గాంధి సాంకేతిక పరిజ్ఞానం పరిమితమని. ఇతరుల సలహా ఎంత మంచిదైనప్పటికీ ఆయన వినేవారు కాదని శ్రీ చౌదరి పేర్కొన్నారు. ఇంజనీర్లు. సంప్రదించే వారికంటే తనకు ప్రతి విషయం తెలిసినట్టు శ్రీ సంజయ్ గాంధి వ్యవహరించే వారని ఆయన సాక్షమిచ్చారు.

సక్రమమైన ఇంజన్‌ను రూపొందించడం విఫలమైనందున, 1973 లో పశ్చిమ జర్మన్ దేశస్తుడు దబ్ల్యు హెచ్. ఎఫ్ ముల్లర్‌ను ఆదేశానికి పంపించడం జరిగిందని శ్రీ చౌదరి చెప్పారు

పశ్చిమ జర్మనీ నుంచి ముల్లర్ రెండు ఎన్ ఎస్ యు. ఇంజన్లను తీసుకువచ్చారని ఆయన తెలిపారు. పైనపేర్కొన్న ఇంజన్లు విషేధం వున్న దిగుమతిచేసుకునే వస్తువుల జాబితాలో వున్నాయి. కనుక పాలం విమానాశ్రయంలో కస్టమ్స్ సుంకం, పెనాల్టీ చెల్లించవలసి వుంది ఈ ఇంజన్‌ల మూల్యాన్ని కస్టమ్స్ సుంకాన్ని ఏ కంపెనీకి చెల్లించింది తనకు తెలియదని ఆయన సాక్ష్యమిచ్చారు.

ఈ రెండు ఇంజనులను గుర్గాన్ మారుతీ ఫ్యాక్టరీలో వుంచడం జరిగిందని, వాహనాల పరిశోధన, అభివృద్ధి సంస్థకు పరీక్ష కోసం పంపిన మారుతి నమూనా కారులో ఒక ఇంజన్‌ను అమర్చడం జరిగిందనిఆయన తనసాక్ష్యంలో పేర్కొన్నారు.

రెండవ ఇంజన్‌ను ఫ్యాక్టరీలో పరీక్షలు జరపడం కోసం వుంచినట్టు ఆయన చెప్పారు. వ్రస్తుతం ఈ రెండు ఇంజన్లు మారుతి ఫ్యాక్టరీ ఆవరణలో వున్నాయని శ్రీ చౌదరి తెలిపారు.

